ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 15.08.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఈరోజు ఘనంగా జరుపుకుంటున్నారు.

2. హైదరాబాద్ గోల్కొండ కోటలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

3. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం తీసుకొస్తామని, ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా సాయం అందించడానికి విధి విధానాలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

4. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును, మూడవ విడత రైతు రుణ మాఫీని ముఖ్యమంత్రి ఈరోజు ప్రారంభిస్తారు.

**డే- గోల్కొండ**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జరిగిన ప్రధాన ఉత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. సాయుధ దళాల కవాతును పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, సంక్షేమానికీ, ప్రజాస్వామ్య విలువలకూ పెద్దపీట వేస్తూ, విశ్వ వేదికపై రాష్ట్రాన్ని సగర్వంగా నిలిపే పాలనకు కృషి చేస్తానని హామీఇచ్చారు. ఇటీవల అమెరికా దక్షిణ కొరియా దేశాలలో పర్యటించి 31 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నామని, వీటి వల్ల 30 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయనీ చెప్పారు.

(Sound Byte - CM-1)

రుణమాఫీ పథకం కింద ప్రతి రైతుకూ న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. స్వాతంత్ర్యం అంటే రాజకీయ విమోచనం కాదని, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవనమే స్వాతంత్ర్యమని చెప్పారు. గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

(Sound Byte - CM-2)

రాష్ట్ర ఆవిర్భావ సమయానికి 78 వేల పైగా కోట్ల రూపాయిల అప్పులుంటే, గత ఏడాది డిసెంబర్ నాటికి 7లక్షల కోట్లకు అప్పులు చేరాయని, తక్కువ వడ్డీతో రుణాలను తీసుకు రావడానికి ప్రయత్నాలుచేస్తున్నట్టు చెప్పారు. ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ను త్వరలో ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నూతన గృహ నిర్మాణం చేపడుతున్నామని, ప్రతి నియోజక వర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఒక్కొక్కరికి 5లక్షలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఎకరాకు 15వేల రూపాయిల చొప్పున

రైతు భరోసా సాయం అమలు చేయడానికి విధివిధానాలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించడంతో పాటు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త సమగ్ర చట్టం తీసుకు రావాలని భావిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

(Sound Byte - CM-3)

ఈ సందర్భంగా గోల్కొండ కోట బురుజులపై కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టకున్నాయి. ఉత్తమ పనితీరు ప్రదర్శించిన అధికారులకు ముఖ్యమంత్రి పురస్కారలందించారు.

ముఖ్యమంత్రి అంతకు ముందు తమ నివాసంలో జాతీయ జెండా ఎగుర వేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో అమర జవానుల స్మృతి చిహ్నం వద్ద నివాళులర్పించారు.

(MSL)

**గవర్నర్:**

హైదరాబాద్ రాజ్ భవన్ లో దర్బార్ హాల్ ఎదుట గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ప్రతి పౌరుడూ దేశం పట్ల గర్వపడాలనీ , దేశం - రాష్ట్రం రెండూ వేగంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని గవర్నర్ కోరారు. రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది, రాజ్‌భవన్ స్కూల్‌లోని చిన్నారులు హాజరయ్యారు.

---MSL

**డే- హైదరాబాద్**

హైదరాబాద్ లోని రాష్ట్ర శాసన మండలి ప్రాంగణంలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభా ప్రాంగణంలో స్పీకరు గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండా ఎగుర వేశారు. మహాత్మా

గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళాలర్పించారు. హై కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి ఆలోక్ అరాధే జాతీయ జెండాను ఎగుర వేశారు. తెలంగాణ లోకాయుక్తలో కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర సచివాలంయంలోనూ, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి GHMC కార్యాలయంలోనూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో కార్యాలయం అధిపతి, డిడిజి ఇంజనీరింగ్ – హరిసింగ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్కలు నాటారు. కేంద్ర బొగ్గు గనులు శాఖమంత్రి G కిషన్ రెడ్డి డిల్లీ లోని తన అధికార నివాసంలో జాతీయ జెండా ఎగురవేశారు.

----MSL

**డే రాజకీయ పార్టీలు**

కాంగ్రెసు ప్రధాన కార్యలయం గాంధీ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పీసీసి ఉపాధ్యక్షుడు నిరంజన్ పలువురు శాసన సభ్యులు, పార్లమెంటు మాజీ సభ్యులు, మాజీ మంత్రులు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. BRS పార్టీ కార్యలయం తెలంగాణ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు జాతీయ జెండాను ఎగురవేశారు. BJP రాజ్య సభ సభ్యులు Dr K లక్ష్మణ్ హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేశారు. బి జె పి OBC మోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. హైదరాబాద్ లోని మదీనాసర్కిల్ వద్ద MIM అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసి జాతీయ జెండాను ఎగరవేశారు. పార్టీ జాయింట్ సెక్రటరీ ఎస్ ఏ హుస్సేన్ అన్వర్ దారుస్సలాం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు TDP తెలంగాణ అధ్యక్షుడు బక్కిని నర్సింహులు పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. CPI రాష్ట్ర

కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఇతర నేతలు హాజరయ్యారు. TDP, CPM, జనసేన తో సహా ఇతర రాజకీయ పార్టీల కార్యాలయాల్లో కూడా జాతీయ జెండా ఎగురవేశారు.

(MSL/NAIK)

**<u>సీతారామ</u>**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి కీలక ఘట్టం ఈరోజు ఆవిష్కృతం కానుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసుల చిరకాల స్వప్నమైన సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ప్రారంభోత్సవం చేయనున్నారు. ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద రెండో పంప్ హౌస్ మోటార్ ను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను విడుదల చేస్తారు. అనంతరం ఖమ్మం జిల్లా వైరాలో జరిగే బహిరంగ సభలో, రైతు రుణ మాఫీ మూడో విడత కింద లక్షన్నర  నుంచి రెండు లక్షల రూపాయలవరకు రుణమాఫీ నిధులను ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. ఇవాళ ఒక్కరోజే రైతులకు సంబంధించి రెండు కీలకమైన కార్యక్రమాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కానుందని మా విలేకరి తెలియచేస్తున్నారు.

(PTC)

**<u>నిర్మల్- షెడ్యూల్డ్ బైట్.</u>**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంపూర్ణత అభియాన్ కింద నిర్మల్ జిల్లా పెంబి మండలం ఎంపికైంది. గర్భిణులకు ప్రత్యేక పోషకాహారం అందిస్తున్నామని ప్రతి నెల క్రమం తప్పకుండా టీకాలు వేస్తున్నామని జిల్లా వైద్యాధికారి రాజేందర్ ఆకాశవాణి కి తెలిపారు.

BYTE

**పిటిసి, నిర్మల్**

డే జిల్లాలు

**<u>ఖమ్మం</u>**

ఖమ్మం పోలీస్ పెరేడ్ పోలీస్ గ్రౌండ్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని ఆయన అన్నారు. ప్రతిభ కనబరిచిన 135 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

**భద్రాద్రి** కొత్తగూడెం జిల్లాలోని ప్రగతి మైదానంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా సమీకృత కార్యాలయ ప్రాంగణాల్లో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి రాహుల్ జాతీయ జెండాను ఎగురవేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... సంపదను సృష్టించి ప్రజలకు పంచాలనే నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అంతాయిపల్లి లో గత కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు. జిల్లా ప్రగతి నివేదికను ఆవిష్కరించారు.

సంగారెడ్డి పరేడ్ గ్రౌండ్ లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కూడా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ పతాకాన్ని ఎగుర

వేశారు. సిరిసిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మహబూబాబాద్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు.

జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదనంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు వందనం స్వీకరించారు.

వరంగల్ జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల ఘనంగా జరుగుతున్నాయి. ఖిల్లా వరంగల్ మైదానంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పిటిసి ... ఖమ్మం, కొత్తగూడెం, సంగారెడ్డి, మంచిర్యాల, సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, ఆదిలాబాద్, జనగాం,